01ATP25F_01ATP25F.qxd 25-06-2023 PM 11:12 Page 1




# అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

సోమవారం 26 జూన్ 2023 పేజీలు : 04


# తెలుగు తమ్ముళ్ల మధ్య వార్....

- పార్థసారథి, సవిత ఇరువర్గాల ఘర్షణ
- బస్సుయాత్రలో ఉద్రిక్త వాతవరణం





తన్నుకుంటున్న తెదేపా కార్యకర్తలు, పోలీసులు లాక్కెళ్లుతున్న ఘర్షణకు కారకుడైన వ్యక్తి

**పెనుకొండ జూన్25 ప్రభాతవార్త**

తెలుగుదేశం పార్టీ చేపట్టిన భవిష్యత్తుకు గ్యారెంటీ బస్సుయాత్ర పెనుకొండలో అభాసు పాలైంది. బి.కె.పార్థసారథి, సవితమ్మ వర్గాల మధ్య ఘర్షణ చోటు చేసుంది. నివురుగప్పిన నిప్పులా ఉన్న వర్గపోరు బస్సుయాత్రలో భగ్గుమంది. నువ్వానేనా అనే రీతిలో ఎన్టీఆర్ విగ్రహం సాక్షిగా ముష్టియుద్ధానికి దిగారు. ఇరువర్గాలు తన్నులాటలో ఒక వ్యక్తికి స్వల్పగాయాలైయ్యాయి. తిమ్మాపురం నుంచి పట్టణంలోకి ప్రవేశించిన బస్సుయాత్రను స్వాగతం పలకడానికి ఎన్టీఆర్ సర్కిల్ వద్ద సవితమ్మ వర్గం పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేసింది. యాత్రలో పాల్గొన్న నాయకుందరికీ పూలమాలు వేసేందుకు సవిత వర్గం నాయకులు, కార్యకర్తలు వేచిఉన్నారు. ఈనేపథ్యంలో నాయకులు ఎన్టీఆర్ ఇప్పటికే ఆలస్యమైందని ఇలాంటివి అవసరం లేదని ముందుకు వెళ్లేందుకు ప్రయత్నించారు. దీంతో కార్యకర్తలు ఆగ్రహం వ్యక్తం చేసి జెండా కర్రను విసిరి వేశారు. జెండా కర్ర నేరుగా వెళ్లి శివ అనే వ్యక్తి తలకు తగిలి గాయమైంది. ఈ సంఘటనతో బి.కె వర్గం తరగబడి జెండా కర్ర విసిరిన వ్యక్తిపైకి దాడికి దిగారు. ఇరువర్గాలు ఒక్కరిమీద ఒకరూ పడి ముష్టియుద్ధంకు పాల్పడ్డారు. అక్కడే ఉన్న నాయకులు వారిని వారించే ప్రయత్నం చేసినప్పటికీ ఘర్షణ ఆపలేకపోయారు.జ జై బి.కె, జై సవితమ్మ అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. పోలీసులు రంగప్రవేశం చేసి కర్ర విసిన వ్యక్తి అక్కడి నుంచి తీసుకెళ్లారు. ఒకే పార్టీకి చెందిన ఇరువర్గాలు ఇలా ముష్టి యుద్ధానికి పాల్పడం ప్రజల్లోచర్చనీయాంశమైంది. పెనుకొండ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీకి కంచుకోటలాంటిది. ?ఇలాంటి నియోజకవర్గంలో వర్గాపోరుతో నాయకులు, కార్యకర్తలు దిక్కుతోచని స్థితిలో కొట్టుమిట్టాడుతున్నారు. ఇరువర్గాలనాయకులపై అధిష్టానం దృష్టి సారించి ఆదిలోనే వర్గపోరు తుంచివేసి ఉంటే ఇలాంటి సంఘటనలు చోటు చేసుకునే పరిస్థితులుండవు. ఒక పక్క నాయకులు, మరో పక్క కార్యకర్తలు ఎటుపోవాలో తెల్చుకోలేక సతమతమౌతున్నారు. ఇప్పటికైనా అధిష్టానం దృష్టి సారించి వర్గాపోరుకు పుల్‌స్టాప్ పెట్టకపోతే భవిష్యత్తులో ఇలాంటి సంఘనలు మరిన్ని చోటు చేసుకుని పార్టీ నియోజకవర్గంలో పట్టుకోల్పోయో ప్రమాధం ఉందని విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.






# ప్రతి పేదవాడి చిరునవ్వే జగనన్న ధ్యేయం

- ఎంపి తలారి రంగయ్య - కలెక్టర్ గౌతమి



మాట్లాడుతున్న ఎంపి రంగయ్య



మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి

**గార్లదిన్నె, జూన్ 25 ప్రభాతవార్త**

గార్లదిన్నె మండల కేంద్రంలో జగనన్న కాలనీలో ప్రధానమంత్రి ఆవాస్ యోజన కార్యక్రమంలోభాగంగా అనంతపురం పార్లమెంట్ సభ్యుడు తలారి రంగయ్య క లెక్టర్ గౌతమి ఆర్డిఓ మధుసూధన్ కాలనీలో పర్యటించి గృహ లబ్ధిదారులతో సమావేశ ఏర్పాటు చేయడంలో అక్కడికి వచ్చినటువంటి లబ్దిదారులతో ఎంపి తలారి రంగయ్య, కలెక్టర్ గౌతమి మాజీ మార్కెట్‌యార్డు చైర్మన్‌నారాయణరెడ్డి మాట్లాడుతూ.. ప్రధానమంత్రి ఆవాస్ యోజనలో భాగంగా ప్రతి పేదవాడికి గృహాలను మంజూరు చేయడం జరిగిందని అందులో భాగంగానే అర్హులైన ప్రతి ఒక్కరికి జగనన్న కాలనీలో ప్రభుత్వం ఎంతో ప్రష్టిత్మకంగా చేపట్టినటువంటి ప్రతి పేదవాడి గృహనివాసిగా ఏర్పాటు చేయాలని అటువంటి దృఢ సంకల్పంతో మహిళల పేరున ఇంటి నివాస పత్రాలను ఏర్పాటు చేసి వారికి అందజేయడం జరిగిందన్నారు.

ఈ కార్యక్రమంలో గార్లదిన్నె సర్పంచు వరకూటి సుబ్బమ్మ ఉపసర్పంచు షేక్షావలి, ఎంపిపి వెంకట్ నారాయణ, రెండవ వైస్ ఎంపిపి కుంచెం రామ్మోహన్‌రెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ సుధాకర్‌రెడ్డి, మండల స్పెషల్ ఆఫీసర్ శాంతి, తహాశీల్దారు ఉషారాణి ఎంపిడిఓ తేజోశ్నా వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# శ్రీ సత్యసాయి, ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్, డాక్టర్ వైఎస్ఆర్ మెమోరియల్ క్రికెట్ టోర్నీ విజేత ఇటుకలపల్లి..!

- టాస్ వేసి మ్యాచ్ ప్రారంభించిన రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి



టాస్ వేస్తున్న ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి



మ్యాచ్ ఆడుతున్న దృశ్యం



క్రీడాకారులతో తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి

**అనంతపురం, జూన్ 25 ప్రభాతవార్త బ్యూరో**

రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి ఆధ్వర్యంలో ఉత్సాహంగా సాగిన శ్రీ సత్యసాయి, ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్, డాక్టర్ వైఎస్ఆర్ మెమోరియల్ క్రికెట్ టోర్నీ విజేతగా ఇటుకలపల్లి జట్టునిలిచింది. మే 23 నుంచి ప్రారంభమైన ఈ టోర్నీ నెలకు పైగా సాగింది. మొత్తం 190 జట్లు పాల్గొన్నాయి. తుదిపోరు ఇటుకలపల్లి-చెన్నేకొత్తపల్లి జట్ల మధ్య ఆదివారం మధ్యాహ్నం ఆర్డీటి స్టేడియంలో జరిగింది. ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పైలా నరసింహయ్య హాజరయ్యారు. ఫైనల్ మ్యాచ్ తిలకించేందుకు వేలాది మంది క్రీడాభిమానులు తరలివచ్చారు. వచ్చిన అందరికీ ఎమ్మెల్యే ఆధ్వర్యంలో భోజన వసతి కల్పించారు.

మ్యాచ్ ప్రారంభానికి ముందు ఇరు జట్ల సభ్యులను ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి, పరిచయం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గెలుపోటములను క్రీడాకారులు సమానంగా తీసుకోవాలన్నారు. క్రీడా స్ఫూర్తి కలిగి ఉండాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉండే క్రీడాకారులను వెలికి తీయాలనే ఉద్దేశ్యంతో ఈ మెగా టోర్నీ నిర్వహించామన్నారు. ఇందుకు సహకరించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. టోర్నీని చాలా చక్కగా నిర్వహించిన నిర్వహకులకు కృతజ్ఞతలుతెలిపారు. అనంతరం ఎమ్మెల్యే టాస్ వేయగా చెన్నేకొత్తపల్లి గెలిచింది. ఫీలి ంగ్ ఎంచుకుంది. మొదటి బ్యాటింగ్ చేసిన ఇటుకలపల్లి జట్టు నిర్ణీత 12 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 106 పరుగులు సాధించింది. 107 పరుగుల లక్ష్యంతో బ్యాటింగ్‌కు దిగిన చెన్నేకొత్తపల్లి జట్టు 3.3 ఓవర్లలో కేవలం 16 పరుగులు సాధించి 5 వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది. ఇంతలోనే వర్షం రావడంతో మ్యాచ్‌కు అంతరాయం కలిగింది. వర్షం తగ్గక పోవడంతో మ్యాచ్‌కు అంతరాయం కలిగింది. వర్షం తగ్గిపోవడంతో చివరికి విజెడి గణన పద్దతిలో ఇటుకలపల్లి జట్టును విజేతగా చెన్నేకొత్తపల్లి జట్టు రన్నర్‌గా ప్రకటించారు.

# 100% ప్రజా సమస్యలు పరిష్కరించడమే లక్ష్యం..!

- జగనన్న సురక్షలో అధికారులతోపాటు ప్రజాప్రతినిధులు, నాయకుల భాగస్వామ్యం - 4 సంవత్సరాల్లో నియోజకవర్గంలో రూ.3వేల కోట్లతో సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలు - విలేఖరుల సమావేశంలో ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి



విలేఖరుల సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి

**ఉరవకొండ, జూన్ 25 ప్రభాతవార్త**

నెల రోజులపాటు నిర్వహించే జగనన్న సురక్ష కార్యక్రమంలో ప్రజా సమస్యలను 100శాతం పరిష్కరించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకోవడం జరిగిందని అందుకే ఇందులో మండల అధికార వ్యవస్థ మొత్తంతోపాటు ప్రజాప్రతినిధులు, పార్టీ మండల నాయకులను భాగస్వాములను చేసి బృందాలుగా ఇంటింటికీ పంపడం జరుగుతోందని ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి అన్నారు. పట్టణంలోని వైసీపీ కార్యాలయంలో ఆదివారం మధ్యాన్నం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వై.విశ్వేశ్వరరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా జగనన్న సురక్ష కార్యక్రమం విజయవంతం చేయాలన్న ఉద్దేశంతో ఎంపీపీలు, జెడ్పీటీసీలు ఇతరత్రా ప్రజా ప్రతినిధులు, మండల నాయకులతో చర్చించడం జరిగిందన్నారు. ఇప్పటికే నిర్వహిస్తున్న గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పనితీరుపై ప్రజలు సంతృప్తిని వ్యక్తం చేస్తున్నారని జగనన్న సురక్షలో దీర్ఘకాలికంగా ఎదుర్కొంటున్న సమస్యలకు పరిష్కారం లభించనుందన్నారు. 11 రకాల సర్టిఫికేట్లు అర్హులందరికీ ఒక్కపైసా ఖర్చు లేకుండా అందించడం జరుగుతుందన్నారు. టీడీపీ హయాంలో సాధికార సర్వేచేసి హౌస్‌హోల్డ్ మ్యాపింగ్ చేశారని వాటి లోపాలను సరిచేయడానికి, కుటుంబ విభజన, రేషన్ కార్డులకు సంబంధించిన సమస్యలను అవసరమైతే సాధికార సర్వేను పక్కనబెట్టి పూర్తీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. ఇందులో భాగంగానే కౌలు రైతులకు సీసీఆర్సీ కార్డులు, ఫ్యామిలి సర్టిఫికేట్లు అందించడం జరుగుతందన్నారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నియోజకవర్గంలోని 15 సచివాలయాల పరిధిలో జరుగాల్సి ఉందని ఆగస్టు 10వ తేదీలోపు పూర్తీ చేయాలని సమీక్షలో నిర్ణయించడం జరిగిందన్నారు. గడప గడపకు సమస్యల పరిష్కారానికి 14 కోట్ల రూపాయలతో గ్రామాల్లో ప్రాధాన్యతగల పనులు జరుగుతున్నాయన్నారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత 4 సంవత్సరాల్లో ఉరవకొండ నియోజకవర్గంలో 3వేల కోట్ల రూపాయలు సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలకు ఖర్చు పెట్టడం జరిగిందన్నారు. ఒక్క ఇన్సూరెన్స్, ఇన్‌పుట్ సబ్సిడినే నియోజకవర్గంలోని రైతులకు 100 కోట్ల రూపాయలు వచ్చిందన్నారు. ఎన్ని పొత్తులు చేసుకొని ఎత్తులు వేసినా వచ్చే ఎన్నికల్లో ప్రతి నియోజకవర్గంలోనూ వైసీపీ గెలుపు ఖాయమన్నారు. ఈ సమావేశంలో ఉరవకొండ, కూడేరు ఎంపీపీలు ఎంపీపీ చందా చంద్రమ్మ, నారాయణరెడ్డి, ఉరవకొండ, విడపనకల్లు జెడ్పీటీసీలు ఏ.సి.పార్వతమ్మ, హనుమంతు, వైస్ ఎంపీపీ యం.నరసింహులు, కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ బి.తేజోనాథ్, వైసీపీ బీసీ విభాగం జిల్లా అధ్యక్షుడు సి.పి.వీరన్న, నాయకులు బసన్న, భీమరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి నీటి బొట్టును ఒడిసి పట్టాలి

-జల్ శక్తి అభియాన్ సెంట్రల్ నోడల్ ఆఫీసర్ రాజేంద్రకుమార్ నేగి




సమావేశంలో మాట్లాడుతున్న జల్‌శక్తి అభియాన్ సెంట్రల్ నోడల్ ఆఫీర్ రాజేంద్రకుమార్ నేగి



జల్‌శక్తి అభియాన్ క్రింద సాగుచేసే పంటలను పరిశీలిస్తున్న దృశ్యం

**శ్రీసత్యసాయి జిల్లా, జూన్ 25, ప్రభాతవార్త ప్రతినిధి:**

ప్రతి వర్షపు నీటి బొట్టును ఒడిసి పట్టాలని జల్‌శక్తి అభియాన్ సెంట్రల్ నోడల్ ఆఫీసర్ రాజేంద్రకుమార్ నేగి పేర్కొన్నారు. పుట్టపర్తి కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో నిర్వహించిన సమావేశంలో ఆయనతో పాటు శాస్త్రవేత్త రాఖి,జాతీయ ఉపాధి హామీ పథకం జాయింట్ కమీషనర్ శివప్రసాద్, జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జల్‌శక్తిఅభియాన్ నోడల్ ఆఫసీర్ రాజేంద్రకుమార్ నేగి మాట్లాడుతూ, జిల్లాలో జల్‌శక్తి అభియాన్ క్రింద చేపట్టిన పనులపై సంతృప్తి వ్యక్తం చేయడంతో పాటు మిగిలిన పనులను కూడా పూర్తీ చేయడంపై దృష్టి పెట్టాలన్నారు. ఉపాధి హామీ పథకం క్రింద వివిధ రకాల పండ్ల తోటల సాగుకు కృషి చేయాలని సూచించారు. జాతీయ ఉపాధి హామీ పథకం సంయుక్త కమీషనర్ శివప్రసాద్ మాట్లాడుతూ, రాష్ట్ర స్థాయిలో జల్‌శక్తి అభియాన్ క్రింద అమలు చేస్తున్న పనులు, ప్రగతిని వివరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు మాట్లాడుతూ, జిల్లాలో నీటి సంరక్షణ, వర్షపునీటి నిల్వ, సాంప్రదాయ నీటి వనరులు, ట్యాంకుల పునరుద్ధరణ,రీ యూజ్, రీచార్జ్ స్ట్రక్చర్స్, వాటర్ షెడ్‌ల అభివృద్ధి, ఇంటెన్సివ్ అఫారెస్టేషన్ పనులు చేపడుతున్నామన్నారు. మార్చి 29, 2022 నుండి ఇప్పటి వరకు 6,138 పనులను చేపట్టగా, అందులో 3,295 పనులను పూర్తీ చేయడం జరిగిందని, మరో 2,843 పనులు త్వరితగతిన పూర్తీ చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. జిల్లా ప్రొఫైల్, వర్షపాతం వివరాలు, జల్‌శక్తి అభియాన్ అమలుతీరు, ఉపాధి హామీ క్రింద చేపట్టిన హార్టికల్చర్, ప్లాంటేషన్, మైక్రో ఇరిగేషన్ తదితర అంశాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా జిల్లా కలెక్టర్ పూర్తీ స్థాయిలో వివరించారు. అనంతరం డ్వామా, వ్యవసాయ, ఉద్యానవ, అటవీ, ఆర్‌డబ్ల్యూఎస్ తదితర శాఖల అధికారులు వారి వారి శాఖల పరిధిలో జల్‌శక్తి అభియాన్ క్రింద చేపట్టిన పనుల పురోగతిని వివరించారు. అనంతరం కలెక్టర్ పి.రున్‌బాబు, నోడల్ ఆఫీర్ రాజేంద్రకుమార్ నేగి, శాస్త్ర వేత్త రాఖీలను శాలువ కప్పి, సత్యసాయి బాబా ప్రతిమను అందించి సత్కరించారు. అనంతరం జిల్లా కేంద్రం సమీపంలో కొత్తచెరువు మండలంలో జలశక్తి అభియాన్ క్రింద అమలు చేస్తు న్న పనులను వారు క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ సమావేశంలో డ్వామా పిడి రామాంజినేయులు, జిల్లా వ్యవసాయాధికారి సుబ్బారావు, జిల్లా గ్రౌండ్ వాటర్ అధికారి రాజశేఖర్ రెడ్డి, పట్టు పరిశ్రమ శాఖ జెడి పద్మమ్మ, ఎపిఎంఐపి పిడి సుదర్శన్,జిల్లా హార్టికల్చర్ అధికారి చంద్రశేఖర్, వాటరీసోర్స్ శాఖ డిఇ గంగాద్రి, అఆర్‌డబ్ల్యూఎస్ ఆర్‌ఇఓ రషీద్ ఖాన్, డిఎఫ్‌ఓ రవీంద్రనాథ్ రెడ్డి, డిఎల్‌పిఓ శివకుమారి తదితరులు పాల్గొన్నారు.

# అమర్ అక్షర సేద్యం ఫలించింది

- ప్రముఖ ఏలూరు యంగన్న రక్తదానాన్ని మహా ఉద్యమంగా తీసుకెళ్లారు.. - ఘనంగా మానవతా 29 వార్షికోత్సవం



టైం పాస్ 2 ఆవిష్కరణ గావిస్తున్న వక్తలు

**అనంతపురం, జూన్ 25 ప్రభాతవార్త బ్యూరో**

మానవతా రక్తదాతల బృందం వ్యవస్థాపకులు తరిమెల అమరనాథరెడ్డి అక్షర సేద్యం ఫలించినది అని, రక్తదానంను మహా ఉద్యమంగా తీసుకెళ్లి ఎందరికో అమర్ మార్గదర్శకులు అయ్యారని వ్యక్తలు అభిప్రాయపడ్డారు. స్థానిక అనంతపురం ఐఎంఏ హాల్‌లో ఆదివారం మానవత 29వ వార్షికోత్సవ సందర్భంగా మానవత సంస్థ ఏర్పాటు చేశారు. సభకు జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకురాలు డాక్టర్‌ప్రసున్న అధ్యక్షత వహించారు. అధ్యక్ష ఉపన్యాసంలో ప్రముఖ డాక్టర్ ప్రసూన ప్రసంగిస్తూ మర్రి విత్తనం మహా వృక్షంగా ఏ విధంగా ఎదుగుతుందో అదే విధంగా తరిమెల అమర్‌నాథ్‌రెడ్డి రక్తదానం అనే సాధారణ కార్యక్రమానికి ఒక మహా ఉద్యమంగా తీర్చి దిద్దడంలో సఫలీకృతమయ్యారు. గడిచిన 29 సంవత్సరాల జిల్లాలో ఒక చరిత్రగా ఆమె అభివరించారు. ఈ సందర్భంగా తరిమెల అమర్‌నాథ్‌రెడ్డి రచించిన 13వ పుస్తకం టైం పాస్ 2 ఆవిష్కరణ కూడా చేశారు. ఆవిష్కర్త అయిన టీచర్ పి.విజయభాస్కర్ మాట్లాడుతున్న తన అంధత్వం వల్ల ప్రతి పనికి ఇతరులపైన ఆధారపడే నేను తరిమెల అమర్‌నాథ్‌రెడ్డి 25 సంవత్సరాల కిందట తమ పాఠశాలలో టిపి మీటింగ్ సందర్భంగా ఆయన మాటలు వన్నాను. అతర్వాత మేము కూడా ఇతరులకు సహాయం చేసే అవకాశ: ర క్తదానం ఉందని, మనసు కళ్లతో అమర్‌నాథ్‌రెడ్డి సమాజాన్ని చూపించారు అని వెల్లడించారు. అమర్‌నాథ్‌రెడ్డి కవిగా తన అనుభవాలను, యుదార్థాలను అక్షర రూపం ఇచ్చి పాటకున్ని ఆలోచింప చేయడం, ఏడిపించడం, నవ్వించడం ఆయన రాతలు చదివిన ప్రతి ఒక్కరికి అర్థం అవుతుంది అన్నారు. అంతేకాకుండా సమాజానికి అద్భుతమైన కార్యకర్తలని అందించడంలోనూ అమర్ సఫలీకృతమయ్యాడు అని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో అనంతపురం నగర డిప్యూటీ మేయర్ కొగటం విజయభాస్కర్‌రెడ్డి, మానవ హక్కుల వేదిక రాష్ట్ర నేత ఎస్ఎం బాషా, విరసం రచయిత్రి శశికళ, రిటైర్డ్ డిప్యూటీ కలెకటర్ గోవిందరాజులు, విద్వాన్ దస్తగిరి, ప్రముఖ వైద్యులు నారాయణప్ప, జెవివి రాష్ట్ర నాయకులు గోపాల్‌నాయక్, జాతీయ నాయకులు ఎస్ఎస్ఎస్ రావు, మమత కన్వీనర్ నగరి నవీన్‌కుమార్, నీడ్స్ అధినేత నూర్ మొహ్మద్, ఆర్టిఏ యాక్ట్ ఉన్నూరప్ప, అనంతపురం ప్రముఖులు కంబదూరి షేక్ నబి రసూల్ తదితరులు పాల్గొన్నారు.

# మడకశిరలో టిడిపి బస్సు యాత్రకు బ్రేకులు..!

- టిడిపి నేతల మధ్య ముదిరిన తారాస్థాయికి చేరిన విబేదాలు
- ఆ వర్గం పాల్గొంటే తాము పాల్గొనబోము అంటున్న మాజీ ఎమ్మెల్సీ వర్గం

**మడకశిర టౌన్, జూన్ 25 ప్రభాతవార్త**

మడకశిర నియోజకవర్గంలో భవిష్యత్తుకు గ్యారంటీ పేరుతో టిడిపి చేపడుతున్న బస్సుయాత్రకు స్థానిక తెలుగు తమ్ముళ్ల మధ్య సమన్వయాన్ని సయోధ్యను సమకూర్చలేక పోవడంతో భవిష్యత్తు గ్యారెంటీకి బ్రేకులు పడనున్నాయా అంటే అవును అన్న సమాధానం వినవస్తోంది. మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, మాజీ ఎమ్మెల్యే ఈరన్నల మధ్య నెలకొన్న విభేదాలు తారాస్థాయికి చేరడంతో మడకశిర ప్రాంతంలో టిడిపి బస్సు యాత్రకు బ్రేక్ పడిందన్న వాదన బలంగా వినవస్తోంది. మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి వర్గానికి క్షేత్రస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు పార్టీలో పదవులు ఉంటున్న నేపథ్యంలో ఆ వర్గం మ ఒత్తం ఫుల్‌జోష్ మీద ఉంటున్న తరుణంలో మాజీ ఎమ్మెల్యే ఈరన్న వర్గం పాల్గొటే తాము పాల్గొనబోమని తెగేసి చెప్పడమే కాకుండా అధిష్టానం దృష్టికి సైతం తీసుకెళ్లినట్లు తెలిసింది. స్థానికంగా అత్యవసర సమావేశాన్ని ఏర్పాటు చేసుకొని ఎమ్మెల్సీ వర్గం తమ వాదనలోని అధిష్టానం దృష్టికి వివిధ రూపాయల్లో తీసుకెళ్లడంలో సఫలమైంది. మాజీ ఎమ్మెల్సీ ఈరన్న మాత్రం తాను నిరుత్సాహ పడకుండా తన వర్గంలోనే బస్సు యాత్ర నిర్వహించడానికి ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నప్పటికీ అధిష్టానం మాత్రం క్యాడర్ ఉన్న ఎమ్మెల్సీ వర్గం బస్సు యాత్రకు దూరంగా ఉంటామని పేర్కొనడంతో విధిలేని పరిస్థితుల్లో అధిష్టానం బస్సు యాత్రకు బ్రేకులు వేసేందుకు సిద్ధం అయినట్లు తెలుస్తోంది. ఇటువంటి తరుణంలో మాజీ ముఖ్యమంత్రి పార్టీ అధినేత చంద్రబాబు జోక్యం చేసుకుంటే తప్ప మంగళవారం బస్సు యాత్ర కొనసాగే పరిస్థితి ఉండదన్నది నర్మగర్భ సత్యం. ఇటువంటి విపత్కర పరిస్థితుల్లో కార్యకర్తలు నిరుత్సాహానికి గురి అవుతున్నారు. ఇప్పటికే జిల్లా స్థాయి ఎన్టీఆర్ శతజయంతి వేడుకలని సైతం ఘనంగా నిర్వహించి అధిష్టానం దృష్టిలో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్న రాష్ట్ర తేదేపా ఉపాధ్యక్షులు , మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి వర్గాన్ని కాదని అధిష్టానం నిర్వహించడానికి వెనుకంజ వేస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం. ప్రధానంగా మాజీ ఎమ్మెల్యే అధికార పార్టీతో మమేకమై ఈ వర్గం నేతలపై కేసులు నమోదుచేస్తున్నాడని ఆరోపించడంతో టిడిపి అధిష్టానం సైతం సందిగ్ధావస్థలో ఉంటూ యాత్రకు బ్రేకులు వేసినట్లు తెలుస్తోంది.

02ATP25_02ATP25.qxd 25-06-2023 PM 11:17 Page 1



## షిర్డిసాయి సేవలో మమేకం కండి

- బిక్షాటన చేస్తున్న సాయి భక్త బృందం



బిక్షాటన చేస్తున్న సాయిబాబా కమిటీ సభ్యులు

మడకశిర టౌన్, జూన్ 25 ప్రభాతవార్త

గురుపౌర్ణమిని పురస్కరించుకుని పట్టణంలోని షిర్డిసాయి భక్త బృందం బిక్షాటన కార్యక్రమాన్ని చేపట్టింది. జులై మూడున నిర్వహించ తలపెట్టిన గురు పౌర్ణమి వేడుకలను ఘనంగా నిర్వహించడానికి సాయి భక్త బృందం సన్నద్ధమవుతోంది. కాగ ఇప్పటి వరకు పట్టణంలో నిర్మించిన శ్రీ షిర్డి సాయి మందిరం అధ్యాత్మిక కేంద్రంగా పరిడవిల్లుతూ మరో షిర్డిగా ఘనతి కెక్కింది. ఇప్పటి వరకు ఆలయంలో నిర్వహిస్తూ వస్తున్న గురు పౌర్ణమి వేడుకలను నిత్యం దైవ దర్శనం కోసం వచ్చే భక్తులు విరాళంగా ఇస్తూ వస్తున్న ధన రూపేన ఇచ్చే కానుకలతో పాటు హుండి ద్వారా వస్తున్న ఆదాయం తో వేడుకలు నిర్వహిస్తున్నా మన్నారు. ఇప్పటికి 17 రోజులుగా 55 గ్రామాల్లో బిచ్చటన కార్యక్రమాన్ని నిర్వహిస్తూ గ్రామస్తుల్ని, భక్తుల్ని, దైవ కార్యంలో మమే కం చేయడమే బిచ్చటన లక్ష్యంగా చేసుకుని బిచ్చటన కార్యక్రమం కొనసాగుతూ ఉన్నది. ఈ బిచ్చటగా కార్యక్రమాన్ని 23 రోజులపాటు నిర్వహించనున్నారు. ఆదివారం మడకశిర పట్టణంలోని ఈ విచారణ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ బిచ్చటన కార్యక్రమంలో ఆలయ కమిటీ శాశ్విత అధ్యక్షుడు చంద్రశేఖర్‌రెడ్డి, నాగిరెడ్డి, బద్రి, గోపాలు, సాయి మహిళా భక్తులు పాల్గొన్నారు. ప్రతి ఏటా గురుపౌర్ణమి వేడుకల్ని వేలాది మంది భక్తులతో కన్నులు పండుగగా రెండు రోజులపాటు నిర్వహించడం విశేషం.

## వృద్ధాశ్రమంలో అన్నదానం

హిందూపురం టౌన్, జూన్ 25 ప్రభాతవార్త



అన్నదానం చేస్తున్న దృశ్యం

హిందూపురం మున్సిపాలిటీ 21వ వార్డు వైసిపి కౌన్సిలర్ మారుతిరెడ్డి జన్మదినం సందర్భంగా ఆదివారం వైసిపి కార్య కర్తలు ఆయన అభిమానులు ఆర్పీజీటి రోడ్డులోని వెంకటేశ్వర వృద్ధాశ్రమంలో వృద్ధులకు అన్నదానం చేశారు. అదే విధంగా మారుతిరెడ్డి జన్మదినం పూరస్కరించుకొని పట్టణంలోని పలువురు వైకాపా నాయకులు ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మారుతిరెడ్డి కుమారుడు అభిజిత్ రెడ్డి, అమర్నాధ్‌రెడ్డి, ఇంద్రశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న సురక్ష కార్యక్రమంపై ప్రజలకు అవగాహన



ప్రజలకు అవగాహన కల్పిస్తున్న ఎంపీడీఓ

గోరంట్ల ,జూన్ 25,ప్రభాతవార్త

జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా ఎంపీడీఓ రఘునాథ గుప్తా ఆధ్వర్యంలో మండల పరిధిలోని వానవోలు తండా,ముత్తరాయని తాండా, గుంటిపల్లి తాండా గ్రామాలలో ఆదివారం ఇంటింట జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు.11 రకాల సర్టిఫికెట్లను ఉచితంగా జారీతో పాటు మరే ఇతర అవసరమైన సర్టిఫికెట్లను కూడా రాష్ట్ర ప్రభుత్వం జగనన్న సురక్ష కార్యక్రమంలో అందిస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి విజయ్ కుమార్‌రెడ్డి,ఎంపిడిఓ రఘుపాథ్ గుప్తా,సంచాయతీ సెక్రటరి బాబ్ జాన్,సచివాలయ సిబ్బంది,వాలంటీర్లు ప్రజలు పాల్గొన్నారు.

## పాము కాటుకు చిన్నారి బలి

బత్తలపల్లి, జూన్ 25 ప్రభాతవార్త



మృతిచెందిన చిన్నారి యశ్వంత్

ఇంటిముందు ఆడుకుంటున్న చిన్నారిని పాము కాటువేయడంతో మృతి చెందిన సంఘటన మండలంలోని గరిశనపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. కుటుంభ సభ్యులు తెలిపిన వివరాల మేరకు గ్రామానికి చెందిన మబ్బు నరేష్, లక్ష్మి దంపతుల కుమారులు యశ్వంత్(5), హర్షలు ఆదివారం ఇంటిముందర ఆడుకుంటున్నారు. ఆ సమయంలో యశ్వంత్‌ను విషపురుగు కుట్టడంతో ఆడుకుటున్న వారు కాస్తా బాగాలేకుండా అవ్వడంతో ఆర్డీటి ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతిచెందినట్లు తెలిపారు. విషపురుగు కుట్టడంతోనే చిన్నారి మృతిచెందినట్లు వైద్యులు తెలిపారు. చిన్నారి మృతిచెందడంతో కుటుంభ సభ్యుల రోధనలు మిన్నంటాయి.

## రద్దైన బస్సులను పునరుద్ధరించండి

- జిల్లా కేంద్రానికి బస్సు నడపండి

అగళి, జూన్ 25 ప్రభాతవార్త

అగళి మండలం పూర్తిగా కర్ణాటక సరిహద్దుప్రాంతం. ఉమ్మడి జిల్లా కేంద్రానికి సుదూర ప్రాంతం అగళి మండలం నుంచి అనంతపురంకి 160 కిలోమీటర్లు కాగా, అగళి నుంచి పుట్టపర్తికి 130 కిలోమీటర్లు. శ్రీ సత్యసాయి జిల్లాకు అగళి నుంచి బస్సులు లేక పోవడంతో వివిధ పనుల నిమిత్తం కార్యాలయాలకు వెళ్లేవారు. పనులకు వె ళ్లేవారు రెండు మూడు బస్సులను మార్చి జిల్లా కేంద్రానికి వెళ్లాల్సిన పరిస్థితి అందుకు సంబంధిత అధికారులు చొరవ తీసుకుని సత్యసాయి జిల్లా కేంద్రానికి అగళి నుంచి బస్సు నడపడంతోపాటు రద్దైన బస్సులను పునరుద్ధరించాలని మండల ప్రజలు కోరుతున్నారు. అగళి-కళ్యాణదుర్గం, అగళి-రాయదుర్గం, అగళి-అనంతపురం, అగళి-గుంతకల్లు, అగళి-కదిరి, అగళి-తిరుపతి బస్సులు నడిపేవారు. వాటిని రద్దు చేయడం మూలంగా ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. రద్దైన బస్సులను పునరుద్ధరించడంతోపాటు మడకశిర-అగళి, హిందూపురం-అగళి, శిరకు బస్సు నడపాలని, సాయంత్రం అగళి నుంచి 5-5:30 మధ్య బస్సు నడపాలని అటు ఉద్యోగులు, ఇటు విద్యార్థులు కోరుతున్నారు.

## పశువుల భీమాకు డబ్బులు చెల్లించాల్సిందే.. !

అగళి, జూన్ 25 ప్రభాతవార్త

గతంలో పశువుల భీమా ఆవులు, గొర్రెలు, మేకలు, గేదెలకు ప్రభుత్వం ఉచితంగా భీమా అందించేది. కానీ ప్రస్తుతం వాటన్నింటినీ మార్చి ఎస్సీ, ఎస్టీ రైతులకు కొద్దిగా వెసులుబాటు కల్పించి మిగతా రైతులు పాడి ఆవులకుగాని, గేదెలు, గొర్రెలకు డబ్బులు చెల్లిస్తేనే భీమా వర్తిస్తుందని జీవో విడుదల చేయడంతో రైతులు అవాక్కయ్యారు. వేలాది రూపాయలు మూగ జీవాలను కొనుగోలు చేసి దానిపై ఆధారపడి జీవనం సాగిస్తున్న తమకు అనారోగ్యంతో ఆవులు, గేదెలు, గొర్రెలు మృత్యువాత పడితే గతంలో ఉచిత భీమా అందేది. ఇప్పుడు మాత్రం డబ్బులు చెల్లించి భీమా చేయించుకుంటేనే వాటికి పరిహారం అందుతుంది. అలా కాకుండా పేద రైతులను అన్నం పెట్టే రైతులను దృష్టిలో ఉంచుకుని ఉచిత భీమా సౌకర్యాన్ని కల్పించాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.

## రాష్ట్రానికి చంద్రబాబు పాలన అవసరం

- భవిష్యత్తుకు గ్యారెంటీ బస్సు యాత్రలో పార్థసారథి



శెట్టిపల్లిలో నాయకులకు స్వాగతం పలుకుతున్న దృశ్యం

పెనుకొండ జూన్25 ప్రభాతవార్త

రాష్ట్రానికి చంద్రబాబు పాలన అవసరమని తెలుగుదేశం పార్టీ శ్రీసత్యసాయి జిల్లా అధ్యక్షులు బి.కె.పార్థసారథి అన్నారు. ఆదివారం భవిష్యత్తుకు గ్యారెంటీ బస్సుయాత్ర పెనుకొండ నియోజకవర్గంలోకి ప్రవేశించింది. మండలపరిధిలోని శెట్టిపల్లి క్రాస్ వద్ద బస్సుయాత్రలో ఉన్న నాయకులకు తెలుగుదేశం శ్రేణులు పెద్ద ఎత్తున స్వాగతం పలికారు. ఈ సందర్భంగా బి.కె విలేకర్లతో మాట్లాడుతూ రాష్ట్రంలో రాక్షస పాలన సాగుతోందన్నారు. వైకాపా ప్రభుత్వం పెద్ద ఎత్తునఅవినీతి కి పాల్పడుతోందని ఆయన ఆరోపించారు. అన్ని వర్గాల ప్రజలు తెలుగుదేశం పార్టీ వైపే ఉన్నారన్నారు. బస్సుయాత్ర ప్రారంభమైన నాటి నుంచి ఎక్కడ చూసిన ప్రజలు బ్రహ్మారథం పడుతున్నారని ఆయన తెలిపారు. వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విజయఢంకా మోగించడం తథ్యం అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రులు కాల్వశ్రీనివాసులు, పల్లెరఘునాథ్‌రెడ్డి, పరిటాల సునీత, నాయకులు రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి సవిత,అంబికా లక్ష్మినారాయణ, నియోజకవర్గం నాయకులు చిన్నపయ్య, రొద్దం నరసింహులు, మునిమడగు వెంకటరాముడు, కేశవయ్య, మాధవనాయుడు, గుట్టూరు సూర్యనారాయణ, రఘువీరా చౌదరి, హూజూరుల్లాఖాన్, జావిద్, రియాజ్, షౌకత్, తివేంద్రనాయుడు, బాబుల్‌రెడ్డి, ప్రసాద్, దాదు, సర్పంచ్ నరసింహులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఖాతాదారుల అభ్యున్నతికి కృషి

- చైర్మన్ అబ్దుల్ జీలాన్



చైర్మన్ జీలాన్ ప్రసంగిస్తున్న దృశ్యం

గుత్తి, జూన్ 25 ప్రభాతవార్త

సమిష్టి సహకారంతో అభివృద్ది పథంలో నడుస్తున్న టౌన్ బ్యాంకు ఖాతాదారుల సంక్షేమానికి తగు చర్యలు చేపట్టినట్లు అబ్దుల్ జీలాన్ పేర్కొన్నారు. స్థానిక వసుధ ఫంక్షన్ హాల్‌లో ఆదివారం బ్యాంకు సర్వజన మహాసభ నిర్వహించారు. ఈసందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ.. నిరార్ధక ఆస్తుల విలువ ఘననీయంగా త గ్గిందన్నారు. డిపాజిట్ల సేకరణలో జాతీయ బ్యాంకులకు పోటీపడుతోందని ఆయన పేర్కొన్నారు. త్వరలో గుత్తి, పామిడి మండల కేంద్రాలలో బ్యాంకు ఆధ్వర్యంలో ఏటిఎంలను ఏర్పాటు చేస్తామన్నారు. అదే విధంగా బ్యాంకు ఖాతాదారులకు డివిడెంట్ చెల్లిస్తామన్నారు. కార్యక్రమంలో బ్యాంకుసీఈఓ మహేశ్వర్ ప్రసాద్, వైస్ చైర్మన్ కృష్ణ, డైరెక్టర్లు నాగరాజు, రాము, వెంకటేష్, నాగరాజు, వీరన్న, మధు, మహబూబ్, వెంకటేష్, దాదా, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## శాస్త్రీయ దృక్పథను పెంపొందించుకోవాలి



పోస్టర్లు విడుదల చేస్తున్న దృశ్యం

గుత్తి, జూన్ 25 ప్రభాతవార్త

మారుతున్న కాలానికి అనుగుణంగా ప్రజానీకం శాస్త్ర సాంకేతిక రంగాలలో శాస్త్రీయ దృక్పతాన్ని అలవర్చుకోవాలని జెవివి రాష్ట్ర అధ్యక్షులు డా.రంగన్న పిలుపునిచ్చారు. ఆదివారం స్థానిక ఆర్ అండ్‌బి అతిథి గృహం వద్ద పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 35 సంవత్సరాల నుంచి ప్రజల్లో ఉన్న మూడ నమ్మకాలను పారద్రోలడానికి జెవివి కృషి చేస్తోందన్నారు. కార్యక్రమంలో నాయకులు వెంకటరామిరెడ్డి, గురుశంకర్, దేశాయినాగరాజు, ఆదినారాయణ, ఖలీల్, మాబూ తదితరులు పాల్గొన్నారు.

## నేడు గడపగడపకు ఎమ్మెల్యే వైవిఆర్

గుత్తి, జూన్ 25 ప్రభాతవార్త

నియోజకవర్గంలో గుత్తిమండలంలోని కొత్తపేట గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి ఎమ్మెల్యే వై.వెంకటరాముడు హాజరవు అవుతున్నట్లు కన్వీనర్ శ్రీనివాసరెడ్డి, హుస్సేన్‌పీరా, గోవర్దన్‌రెడ్డిలు తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల గురించి వివరిస్తూ వారి సమస్యలను త ఎలుసుకోవడానికి ఈ కార్యక్రమం చేపట్టామన్నారు. సచివాలయ సిబ్బంది, కన్వీనర్లు, గృహ సారధులు తప్పనిసరిగా హాజరు కావాలని తెలిపారు.

## రీచార్జ్‌స్ట్రక్చర్‌ను పరిశీలించనున్న జల శక్తి అభియాన్ బృందం

- ఎంపీడీఓ రఘునాథ్ గుప్తా

గోరంట్ల,జూన్ 25,ప్రభాతవార్త

మండల పరిధిలోని పలు గ్రామాల్లో గతంలో చేపట్టిన పనులను పరిశీలించడానికి కేంద్ర జలశక్తి బృందం సోమవారం మంబలానికి రానున్నట్లు ఎంపీడీఓ రఘునాథ్ గుప్తా తెలిపారు.ఈ సందర్భంగా మండల పల్లి పంచాయతీ పరధిలోని ఖజాపురం గ్రామంలో బోర్వెల్ రీచార్జ్ స్ట్రక్చర్‌ను పరిశీలించనున్నారు. అనంతరం మండలంలో పలు పనులను పరిశీలించనున్నారు. కావున ఈ కార్యక్రమానికి మండలంలోని గ్రామ సర్పంచు, ఎంపీటీసీ, జడ్పిటిసి,వైస్ ఎంపీపీలు,ఎంపిటిసిలు,మండల కోఆప్షన్ సభ్యులు, ఉపాది సిబ్బంది,సచివాలయ సిబ్బంది,హాజరుకావాలని ఆయన సూచించారు.

## నేడు స్పందన కార్యక్రమం

పుట్టపర్తిరూరల్, జూన్ 25, ప్రభాతవార్త

శ్రీసత్యసాయి జిల్లా కేంద్రమైన పుట్టపర్తిలో నేడు స్పందన కార్యక్రమాన్ని యధాతథంగా నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు ఒక ప్రకటనలో తెలియజేశారు. అలాగే జిల్లా కేంద్రంతో పాటు డివిజన్, మండల, గ్రామ స్థాయిల్లో కూడా స్పందన కార్యక్రమం ఉంటుందన్నారు. ప్రజలు ఉదయం 09:30 గంటల నుండి వారి వారి వినతులను అర్జీల రూపంలో సమర్పించాలని, అర్జీలతో పాటు ఆధార్ కార్డు నకలు, ఫోన్ నెంబర్‌ను తప్పనిసరిగా జత చేయాలన్నారు. ఈ కార్యకమ్రానికి వచ్చే ప్రతి ఒక్కరూ సామాజిక దూరం పాటించాలన్నారు.

## పలకరించిన ఋతుపవనాలు

కంబదూరు,జూన్ 25,ప్రభాతవార్త

ఖరీఫ్ సీజన్ 2023 ప్రారంభ మాసంలో ఋతుపవనాలు పలకరించడంతో ఆదివారం కంబదూరు మండలంలో తెలిక పాటి వర్షాలు కురిశాయి,దీంతో ఖరీఫ్ సీజన్‌లో వేరుశెనగ పంటను సాగు చేయడానికి రైతాంగం సిద్ధమవుతున్న తరుణంలో ప్రారంభ దశలో వరుణ దేవుడు చిరుజల్లులు కురిపించడంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.ఈ ఏడాదైనా వరుణ దేవుడు కరుణతో సకాలంలో వర్షాలు కురిసి మంచి పంటలు పండాలని మండల వ్యాప్తంగా పలువురు రైతులు ఆకాంక్షిస్తున్నారు.

## ఉపాధి హామీ పనులపై కేంద్ర బృందం పరిశీలన




ఉపాధి హామి పనులను పరిశీలిస్తున్న దృశ్యం

ధర్మవరం,జూన్ 25,ప్రభాతవార్త

ధర్మవరం మండలంలో ఆదివారం కేంద్ర బృందం పర్యటించి పలు ఉపాధి హామీ పనులను పరిశీలించారు.ఈ బృదం సభ్యులు ముందుగా పోతుల నాగేపల్లి సంచాయతీ గ్రామ పరిధిలో గల జరిగిన పనులపై క్షేత్ర స్థాయి సహాయకులను అడిగి వివరాలు తెలుసుకున్నారు.స్థానిక ఉపాధి హీమి కూలీలతో మాట్లాడి ఇప్పటి వరకు నిర్వహించిన పనులపై ఆరా తీశారు. కూలీల ఆధాయం, పనిదినాలు, ఉపాధి సిబ్బంది సబకూర్చిన సౌకర్యాల గురించి ప్రశ్ని ంచారు. తరువాత కుంభం చంద్రమ్మకు చెందిన 5ఎకరాల పొలంలో,ఉపాధి హామి పథకంలో భాగంగా సాగు చేసిన మామిడి తోటల పెంపకం గురించి రైతును వివరాలు అడిగి తెలుసుకున్నారు.రుతుపవనాలు ప్రారంభానికి ముందు వర్షపు నీటిని సంరక్షించడం తదితర వాటిపై జల శక్తి అభియాన్ కేంద్ర బృందం గ్రామస్తులకు వివరించారు.ఈ కార్యక్రమంలో సెంట్రల్ గ్రాండ్ వాటర్ సైంటిస్ట్ రాఖీ,జల శక్తి అభియాన్ సెంట్రల్ ఆఫీషర్ రాజేద్ర కుమార్,గ్రామీణ అభివృద్ధి జాయింట్ కమిషనర్ శివప్రసాద్,డ్రామా పీడీ రామాంజనేయులు,ఏపీఒ అనిల్ కుమార్‌రెడ్డి,ఫీల్డ్ అసిస్టెంట్ మురళిరెడ్డి,గ్రామ సర్పంచ్‌తో పాటు వైసీపీ నాయకులు వెంకటరామిరెడ్డి తదతర ఉపాధి కూలీలు,రైతులు పాల్గొన్నారు.

## ప్రజలకు చేరువలో నిత్యం ఉండాలి



కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న పరిటాల శ్రీరామ్

తాడిమర్రి, జూన్ 25 ప్రభాతవార్త

రాబోయే ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని కార్యకర్తలు, టీడీపీ నాయకులు ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండి టీడీపీ చేపడుతున్న కార్యక్రమాలను ప్రజలకు చేరువ చేయాలని పరిటాల శ్రీరామ్ పేర్కొన్నారు. ఆదివారం తాడిమర్రిలోని ఒక రైస్ మిల్లు వద్ద జరిగిన టిడిపి కార్యకర్తల సమావేశంలో ఆయన ముఖ్య అతిథులుగా పాల్గొని దిశ నిర్దేశం చేశారు. ధర్మవరం నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీకి వీరాభిమానులు ఉన్నారని అందులో తాడిమర్రిమండలం మొదటిదన్నారు. మండలంలోని టిడిపి నాయకులు, కార్యకర్తలు ఒకటిగా ఉండి చంద్రబాబునాయుడు ప్రకటించిన ఆరు సూత్రాల మేనిఫెస్టోను ప్రజలకు వివరించాలన్నారు. కార్యక్రమానికి పలు గ్రామాల నుంచి అధిక సంఖ్యలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. సభా స్థలికి పరిటాల శ్రీరామ్ రాగానే కార్య కర్తలు ఆయనకు ఘన స్వాగతం పలికారు. పుష్పగుచ్చాలు, శాలువాలు కప్పి ఆయనను సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ కన్వీనర్ ఏకపాదంపల్లి కూచి రాము, టిడిపి నాయకులు కొనెదెల రాజశేఖర్, నీరబొమ్మ మల్లికార్జున, ఈడిగ భాస్కర, ఎస్సీ నాయకులు గణేష్, ముంటిమడుగు హర్ష, చిల్లకొండాయిపల్లి సాయి, ఆత్మకూరు బిసి సెల్ నాయకులు, ముసుగు శ్రీనివాసులు, నిడిగల్లు సర్పంచు నాగభూషణం, రవీంద్రరెడ్డి, దుర్గా, పాపానాయుడు తదితర వందలాది మంది కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ సేవలు మరింత విస్తృతం చేయండి

ధర్మవరం,జూన్ 25,ప్రభాతవార్త



నూతనంగా ఎన్నికైన సభ్యులు

లయన్స్ క్లబ్ సేవలను పట్టణ గ్రామీణ ప్రాంతాలలో మరింత విస్తృతం చేసి మంచి గుర్తింపు పొందాలని మాజీ లయన్స్ క్లబ్ గవర్నర్ రమేష్ నాథ్ రెడ్డి పేర్కొన్నారు. పట్టణంలోని ఎర్రగుంటలో గల లయన్స్ క్లబ్ కార్యలయంలో నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి వారు ముఖ్య అతిథిగా విచ్చేశారు.సభ విన్వహణ క్లబ్ వ్యవస్థాపకులు బి.వెంకటస్వామి,సభాధ్యాక్షులుగా చందా నాగరాజు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం ప్రారంభించారు.నూతన కమిటీలో అధ్యక్షులుగా గూడురు మోహన్‌దాస్,కార్యదర్శిగా గూడురు రాజగోపాల్,కోశాధికారిగా ఎం,వేణు గోపాల స్వామితో పాటు మిగిలిన సభ్యుల చేత మాజీ గవర్నర్ రమేష్‌నాథ్‌రెడ్డి ప్రమాణ స్వీకారం చేయించారు.అనంతరం మాజీ గవర్నర్ క్లబ్ ప్రతినిధులు ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో అజయ్ కుమార్, వెంకటేష్ కుమార్,కొత్త శ్రీరాములు,పళ్లెం వేణుగోపాల్,మెటికల కుళ్ళాయప్ప, పుట్లూరు నరసింహులు, గోసే రాధాకృష్ణ,సాగా సురేష్, ఉట్టి శివప్రసాద్, చెన్నం శెట్టి జగదీశ్వర ప్రసాద్, రమేష్ బాబు,నాగేంద్ర,సూర్య నాగరాజు, ముక్తాపురం కృష్ణ పాల్గొన్నారు.

## అభాగ్యులను ఆదుకోవడం గొప్ప సేవ



విద్యార్థిని ఆర్.స్వప్నబాయికు చెక్కు అందిస్తున్న దాత జి.డేవిడ్‌నాయక్. చిత్రంలో బంజారా జాతీయ నేత ఎస్.కె.కేశవనాయక్ తదితరులు

ఉరవకొండ, జూన్ 25 ప్రభాతవార్త

అణగారిన వర్గాలకు చెందిన తల్లిదండ్రులు కోల్పోయి అభాగ్యులుగా మిగిలిన వారిని గుర్తించి వారి చదువుకు ముఖ్యంగా బాలికా విద్యను ప్రోత్స హించడానికి ఆర్థిక చేయూతనందించడం ఎంతో గొప్ప సేవ అని బంజారా సంఘం జాతీయ నాయకులు ఎస్.కె.కేశవనాయక్ అన్నారు. వజ్రకరూరు మండలం రూపానాయక్ తండా గ్రామంలో ఆదివారం జరిగిన కార్యక్రమంలో చిన్నతనంలోనే తల్లిని కోల్పోయిన గ్రామానికి చెందిన విద్యార్థిని ఆర్.స్వప్నబాయి విద్యాభ్యాసానికి గ్రామానికే చెందిన గావిడి డేవిడ్‌నాయక్ 10వేలు రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా డేవిడ్ నాయక్ గ్రామంలోని అభాగ్యులకు అందిస్తున్న సేవలను కొనియాడిన గ్రామస్థులు అతన్ని సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉరవకొండ రూరల్ సీఐ బి.శేఖర్, మాజీ జెడ్పీటీసీ తులసీదాస్ నాయక్, గ్రామ పెద్దలు దాసు నాయక్, మాజీ సర్పంచ్ సోమిబాయి, రామక్కబాయి, నంగరేర్‌నాయక్, సుబ్రమణ్యంనాయక్, డావ్ ఉమాపతినాయక్, కార్బారి ఉదానాయక్, భంగి దుర్గ, సోల్మన్‌రాజ్, ఆర్.ధర్మనాయక్, డి.భానునాయక్ తదితరులు పాల్గొన్నారు.

## గురుకుల పాఠశాలను సందర్శించిన జిల్లా ఎస్పీ

ఉరవకొండ, జూన్ 25 ప్రభాతవార్త

పట్టణంలోని డా॥బి.ఆర్.అంబేద్కర్ సాంఘిక సంక్షేమ బాలికల గురుకులను ఆదివారం రాత్రి జిల్లా ఎస్పీ కంచి శ్రీనివాసరావు సందర్శించారు. గురుకులంలో మైనర్ బాలిక అత్యాచారానికి గురైన ఉదంతం బాలిక కుటుంబ సభ్యులు పోలీసులకు పిర్యాదు చేయడంతో వెలుగులోకి వచ్చిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో ఆయన రాత్రి గురుకుల పాఠశాలకు వెళ్లి ప్రిన్సిపాల్ సునీతతో ఘటనపై ఆరా తీసిన అనంతరం డార్మెట్రీ తదితరాలను పరిశీలించారు. అనంతరం డీఎస్పీ, సీఐలకు పలుసూచనలు చేసినట్లు సమాచారం. ఈ కార్యక్రమంలో ఆయన వెంట గుంతకల్లు డీఎస్పీ యు.నరసింగప్ప, యుపీఎస్, రూరల్ సీఐలు వి.హరినాధ్, బి.శేఖర్, ఎస్ఐ టి.పి.వెంకటస్వామి సిబ్బంది ఉన్నారు.

## ఆదర్శం సత్యసాయి విద్యాలయం

-అపూర్వం...ఆత్మీయ సమ్మేళనం

-ఈశ్వరమ్మ స్కూల్ మొదటి విద్యార్థి బృందం



ఈశ్వరమ్మ స్కూల్ 1980-81 బ్యాచ్ అపూర్వ సమ్మేళనం దృశ్యం

పుట్టపర్తి, జూన్ 25, ప్రభాతవార్త

విద్యలో విలువలను మిళితం చేసి.. విద్యార్థుల్లో క్రమశిక్షణ అలవర్చి బోధిస్తున్న శ్రీసత్యసాయి విద్యావ్యవస్థ ఆదర్శమని వక్తలు కొనియాడారు. భగవాన్ సత్యసాయి బాబా తన మాతృమూర్తి ఈశ్వరమ్మ పేరిట నెలకొల్పిన పాఠశాల 1980-81 మొదటి బ్యాచ్ ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. శ్రీసత్యసాయి జిల్లా కేంద్రం ఎస్పి కార్యాలయం సమీపంలో ప్రశాంతి ఇంగ్లీస్ మీడియం స్కూల్ నందు కార్యక్రమాన్ని నిర్వహించారు. నాలుగుదశాబ్దాల క్రితం విద్యాబుద్ధులు నేర్పిన అధ్యాపక బృందం అభ్యశించిన విద్యార్థినీ, విద్యార్థులు మేలు కలయిక అపూర్వమైన ఆత్మీయ సమావేశానికి వేదికైంది. భగవాన్ శ్రీ సత్యసాయి బాబా పుట్టపర్తి కేంద్రంగా అలనాడు వెనుకబడిన ఈ ప్రాంతంలో విలువలతో కూడిన ఉచిత విద్యను ప్రదానం చేశారని వక్తలు స్మరించుకున్నారు. నాటి తరం విద్యావిదానం నేటి తరానికి ఆదర్శమన్నారు. క్రమశిక్షణతో కూడిన నడవడిక, జీవిత పాఠాలను నాడు గురువులు బోధించారన్నారు. అలనాటి ప్రేమానురాగాలు, అప్యాయతలు నేడు కనుమరుగవుతున్నాయన్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు ఆంజనేయులు, మల్లికార్జున, దేవేంద్రగుప్త, సత్యనారాయణ, లక్ష్మినరసప్ప, నారాయణ, గోపాల్‌లను మెమొంటోలు, వెండి లక్ష్మి ప్రతిమలు, పూలమాలలు, దుశ్శాలువలతో సత్కరించారు. మహిళా విద్యార్థినులకు వెండికుంకుమ భరిణెలు అందజేశారు. ఈ సందర్భంగా పూర్వపు విద్యార్థులు పరస్పరం తమ కుటుంబ విషయాలను పంచుకొని విందు బోజనాలు ఆరగించారు.

## లేపాక్షి నాలెడ్జ్ హబ్ భూములు తిరిగి రైతులకు ఇవ్వాల్సిందే



సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

పుట్టపర్తిటౌన్, జూన్ 25, ప్రభాతవార్త

జిల్లాలోని లేపాక్షి నాలెడ్జ్ హబ్ భూములు తిరిగి రైతులకు ఇచ్చేవరకు పోరాడుతామని సిపిఐ రైతు సంఘం నాయకులు హెచ్చరించారు. ఆదివారం ఆ పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశం నందు జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్ మాట్లాడుతూ, లేపాక్షి హబ్ భూములను ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చౌకగా లాక్కునేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. గతంలో వైఎస్.రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉండగా బెల్ పరిశ్రమ పేరుతో రైతు వద్ద చౌకగా కొనుగోలు చేసి 8,800 ఎకరాలను తీసుకున్నారన్నారు. అయితే ఇప్పటి వరకు ఆ పరిశ్రమ రాలేదని, ఇప్పుడు వై.ఎస్.జగన్ 20 వేల కోట్ల విలువ చేసే భూములను 500 కోట్లు మాత్రమేఇచ్చి ఆయనకు కావాల్సిన వారికి కట్టబెట్టే ప్రయత్నం చేస్తున్నారన్నారు. రైతులకు తిరిగి ఆ భూములను అప్పగించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. అలాగే జిల్లాలో అర్హులైనవారందరికీ ఇంటిపట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కాటమయ్య, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అంజి, మధు, రమణ, గంగాధర్, జయలక్ష్మి, శ్రీరాములు, కుళ్ళాయప్ప పాల్గొన్నారు.

## అత్యాచార ఘటనపై కేసు నమోదు

-వైద్య పరీక్షల నిమిత్తం బాలిక జిల్లా కేంద్ర ఆసుపత్రికి తరలింపు

ఉరవకొండ, జూన్ 25 ప్రభాతవార్త



ప్రిన్సిపాల్ తో మాట్లాడి వివరాలు తెలుసుకొంటున్న డీఎస్పీ

ఉరవకొండకు చెందిన మైనర్ బాలికపై జరిగిన అత్యాచార ఘటనపై ఉరవకొండ పోలీసులు ఆదివారం రాత్రే కేసు నమోదు చేశారు. అప్‌గ్రేడ్ పోలీస్ స్టేషన్ సీఐ వి.హరినాథ్ తెలిపిన మేరకు వివరాల్లోకి వెళితే...ఘటనపై బాధిత బాలిక తల్లి ఇచ్చిన పిర్యాదు మేరకు అత్యాచారానికి పాల్పడినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న బి.ఆర్.అంబేద్కర్ సాంఘిక సంక్షేమ బాలికల గురుకులంలో ఇదివరకు అటెండర్‌గా పనిచేసి బదిలీ అయిన రామాంజినేయులు, అతనితోపాటు వచ్చిన గుర్తు తెలియని వ్యక్తి, వారికి సహకరించినట్లు చెబుతున్న సెక్యూరిటీ గార్డు జానకిపై సెక్షన్లు 376 (2), 376డిఎ, 120బి, 324 ఐపీసీ,5(1),6 పోక్సో యాక్ట్ కింద కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. బాధిత బాలికను వైద్య పరీక్షల నిమిత్తం జిల్లా కేంద్ర ఆసుపత్రికి తరలించామని తెలిపారు.

**గురుకులాన్ని సందర్శించి విచారణ చేసిన డీఎస్పీ యు.నరసింగప్ప:**

కాగా ఉదయం గుంతకల్లు డీఎస్పీ యు.నరసింగప్ప బాలిక అత్యాచారానికి గురైనట్లు చెబుతున్న పట్టణంలోని శివరామిరెడ్డి కాలనీలోగల బి.ఆర్.అంబేద్కర్ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలను సందర్శించి విచారణ చేపట్టారు. బాలికలపై అత్యాచారం జరిగిన హాస్టల్, పరిసరాలను పరిశీలించి ప్రిన్సిపాల్ సునీతతో సమావేశమై వివరాలు సేకరించారు. అనంతరం డీఎస్పీ తనను కలిసిన విలేఖరులతో మాట్లాడుతూ ఇది సున్నితమైె కేసని దర్యాప్తు జరుగుతోందన్నారు. ఆయన వెంట సీఐలు వి.హరినాథ్, బి.శేఖర్, ఎస్ఐ టి.పి.వెంకటస్వామి సిబ్బంది ఉన్నారు.

**గురుకులంలో సాంఘిక సంక్షేమశాఖ జేడీ విచారణ**



ప్రిన్సిపాల్ సునీతతో మాట్లాడుతున్న సాంఘిక సంక్షేమశాఖ జాయింట్ డైరెక్టర్ మధుసూదన్‌రావు. చిత్రంలో డీసీపీ మురళీకృష్ణ, ఏఎస్‌డబ్ల్యూఓ రాంమోహన్ ఉన్నారు

పట్టణంలోని శివరామిరెడ్డి కాలనీలోగల డా॥బి.ఆర్.అంబేద్కర్ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో ఆదివారం మధ్యాన్నం సాంఘిక సంక్షేమశాఖ జాయింట్ డైరెక్టర్ మధుసూదన్‌రావు విచారణ చేపట్టారు. గురుకులంలో 8వ తరగతి చదువుతున్న 13 సంవత్సరాల వయసుగల మైనర్ బాలికపై అత్యాచారం ఘటన వెలుగులోకి వచ్చిన నేపథ్యంలో ఆయన డీసీఓ మురళీకృష్ణ, ఏఎస్‌డబ్ల్యూఓ రాంమోహన్‌తో కలిసి గురుకులం చేరుకొని ప్రిన్సిపాల్ సునీత, సిబ్బందితో సమావేశమై వివరాలు సేకరించారు. ఘటన ఎప్పుడు జరిగింది, మీ దృష్టికి ఎప్పుడు వచ్చింది, ఎవరిపై ఆరోపణలు వచ్చాయన్న విషయాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పోలీస్ స్టేషన్ చేరుకొని డీఎస్పీ నరసింగప్పతో బాలిక కుటుంబీకుల పిర్యాదు, కేసు వివరాలను తెలుసుకొని ఎఫ్ఐఆర్ కాపీ తీసుకున్నారు. ప్రాథమిక నివేదికను జిల్లా కలెక్టర్‌కు అందజేయనున్నట్లు జేడీ తెలిపారు.

03ATP25_03ATP25.qxd 25-06-2023 PM 11:35 Page 1



# గ్రామాభివృద్ధిపై టీడీపీ సెల్ఫీ ఛాలెంజ్ విరిసిన

## హిందూపురం పార్లమెంట్ అధికార ప్రతినిధి శశాంక్ చౌదరి

ఆత్మకూరు జూన్ 25 ప్రభాతవార్త

మండలంలోని గ్రామాభివృద్ధిపై టీడీపీ నాయకుడు హిందూపురం పార్లమెంట్ అధికార ప్రతినిధి, తెదేపా నాయకులు పి.సిద్దరాంపురం గ్రామంలో తెలుగుదేశం పార్టీ పాలనలో జరిగిన అభివృద్ధి పనులు తెలియజేస్తూ ఆదివారం పి.సిద్దరాంపురం గ్రామంలో తెదేపా నాయకులు సెల్ఫీ ఛాలెంజ్ చేశారు. ఈ సందర్బంగా తెదేపా నాయకుడు శశాంక్ చౌదరి మాట్లాడుతూ పి.సిద్దరాంపురంలో అభివృద్ధి జరిగినదంటే అది కేవలం చంద్రబాబు నాయుడు పాలనలో తెదేపా నాయకురాలు మాజీ మంత్రి పరిటాల సునీత ఆధ్వర్యంలోనే జరిగిందని పేర్కొన్నారు. మండల కేంద్రానికి 4 కిలోమీటర్ల దూరంలలో ఉన్న గతంలో కాం గ్రెసు, వైసిపి పాలనలో ఏమి అభివృద్ధి చేయలేదని మండిపడ్డారు. 2014లో టీడీపీ ప్రభుత్వం వచ్చాక, అప్పటి మంత్రివర్యులు పరిటాల సునీత, పరిటాల శ్రీరాం ఆధ్వర్యంలో 5 సంవత్సరా లలో పి.సిద్ద రాంపురం గ్రామం అభివృద్ధి వైపు పయనించినదన్నారు. గ్రామంలోని వీధుల్లో నడవాలంటే చాలా కష్టంగా ఉండేదని, వర్షం వస్తే బురదలో నడవాలి. ఈ పరిస్థితిని గమనించిన పరిటాల సునీత ఎస్‌డీపీ, ఆర్‌డిఎఫ్, జడ్‌పి, ఏన్ఆర్ జీఎస్ నిధులతో కులాలకు అతీతంగా, కాంగ్రెస్, వైఎస్ఆర్ పార్టీ వారు ఉండే కాలనీలో మెదట సిమెంట్ రోడ్లు కోటి 80 లక్షల తో వేయించిన ఘన త తెదేపా నాయకురాలు పరిటాల సునీతదని తెలియ జేశారు. ప్రజలకు తాగు నీరు సమస్యను తీర్చుటకు గ్రామానికి 3 కిలోమీటర్లల దూరంలోని హంద్రీ-నీవా కాలువ సమీపంలో ఎస్‌డిఎఫ్ గ్రాంట్ తో 15 లక్షలు తో బోరు, పైప్‌లైన్ వేసి ప్రజల తాగునీరు సమస్యను తీర్చినది తెదేపా ప్రభుత్వమని, ఆత్మకూ రు నుంచి పి.సిద్దరా ంపు రంకు 4 కిలో మీటర్ల మేర కోటి 50 లక్షల తో నిధులతో తారు రోడ్డు వేయించిన ఘనత వీర వనిత మాజీ మంత్రి పరిట ాల సునీతని కొనియా డారు. చీకట్లో మగ్గు తున్న గ్రామంలో 200 ఎల్‌ఈడి బల్బ్ వీధి దీపాలు వేయించి వెలుగు నింపిన దని, ఇంటింటికి మంచి నీటి కొళ్ళాం ఏలు, పేద ప్రజల అభివృద్ధి కోసం బీసీ, ఎస్,సీ, కార్పొరేషన్ల ద్వారా 50 మందికి సబ్సిడీ రణాలు,



అభివృద్ధి పనులను చూపిస్తూ సెల్ఫీ ఛాలెంజ్ చేస్తున్న తెదేపా నాయకులు

**పార్టీలకు అతీతంగా అర్హత కల్గిన వారందరికి 200 మందికి పెన్షన్లు మంజూరు :** చేయించామన్నారు. రైతలకు లో ఓల్టేజ్ సమస్యను తీర్చుటకు గాను గ్రామంలో విద్యుత్ సబ్‌స్టేషన్‌ను ఏర్పాటు చేయించిదని, గ్రామ ప్రజలు ఫ్లోరైడ్ నీళ్ల తాగి ఆరోగ్యాలు చెడిపోకుండా స్వంత ఖర్చులతో వాటర్ ప్లాంట్ చేసి మంచినీరు అందిస్తుందన్నారు. గ్రామంలో 7.5 లక్షలతో అంగన్‌వాడీ భవనం, 5 లక్షలతో కమ్యూనిటీ భవనం, 23 లక్షలతో కల్వర్టు లు, 60 లక్షల తో నీరు-చెటు కార్యక్రమం, చెక్‌డ్యామ్, మరుగుదొడ్లు, పాఠశాలకు ప్రహరీగోడ పలు అభివృద్ధి పనులను కేవలం 4 ఏళ్లలో చేసి చూపించిన ఘనత తెదేపా ప్రభుత్వాదని పేర్కొన్నారు. వైఎస్ఆర్ పాలనలో గ్రామంలో ఎంత అభివృద్ధి చేశారో చూపించాలని వైసీపీ నాయకులకు తెదేపా నాయకుడు హిందూపురం పార్లమెంట్ అధికార ప్రతినిధి శశాంక్‌చౌదరి, తెదేపా నాయకులు సవాల్ విసిరారు. రాప్తాడు నియోజవర్గంలో చేపట్టుతున్న బస్సు యాత్రను విజయ వంతం చేయాలని తెదేపా కార్య కర్తలకు, నాయకులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శ్రీదేవి, ఉప సర్పంచ్ గంగన్న, మాజీ జడ్పీటీసీ హనుమంతురాయ చౌదరి, శ్రీనివాసులుచౌదరి, ఓబులేసు, రవిచౌదరి, తదితరులు పాల్గొన్నారు.

# అట్టహాసంగా ఆర్టిటి పూర్వ వైద్యుల ఆత్మీయ సమ్మేళనం

## - మధుర స్మృతులు.. తీపి జ్ఞాపకాలతో.. భావోద్వేగం

అనంతపురం కల్చరల్, జూన్ 25 ప్రభాతవార్త

సేవే పరమావధిగా కరువు జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో ఆర్డిటి ఆధ్వర్యంలో విధులు నిర్వర్తించిన పూర్వ వైద్యుల ఆత్మీయ సమ్మేళనం ఆధ్యాంతం మధుర స్మృతులు, తీపి జ్ఞాపకాలతో సాగింది. ఆదివారం కొర్రపాడు హిల్‌వ్యూ ఫామ్ హౌస్, లక్ష్మి నివాసంలో జరిగిన ఈ కార్యక్రమానికి రాము అసోషియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రముఖ హోమియో వైద్య నిపుణులు డాక్టర్ పోగుల కుమారయ్య అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథులుగా ఆర్‌డిటి డైరెక్టర్ సుధీంద్రరావు, శివన్నలు విచ్చేశారు. ముందుగా ఫాదర్ చిత్రపటానికి పూలమాలలు వేసి జ్యోతి ప్రజ్వలన చేసి, సుగంధ పుష్పాలతో నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఉమ్మడి అనంతపురం జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో తమ విధి నిర్వహణలో చోటు చేసుకున్న అనుభవాలను పంచుకున్నారు. ఆర్డిటిలో వైద్య సేవలు నిర్వహించడం ద్వారా ఆ తర్వాత కూడా తమ జీవితంలో సేవ అన్నది భాగమైందని పేర్కొన్నారు. తమ సేవలకు ప్రతిగా ఆ దేవుడు తమ పిల్లల భవిష్యత్తును ఎంతో ఉన్నతంగా తీర్చి దిద్దారని, ఇ ంతటి బృహత్తర అవకాశం కల్పించిన ఆర్డిటి వ్యవస్థాపకులు ఫాదర్ ఫెర్రర్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు. అనేక సంవత్సరాల తర్వాత కలవడంతో పూర్వ వైద్యులలో భావోద్వేగం కనిపించింది. డాక్టర్ సుధీంద్రరావు ఆర్డిటి పూర్వ వైద్యుల సేవలను ఎంతగానో కొనియాడారు. అనంతరం ము ఖ్య అతిథులు ఆర్డిటి హెల్త్ డైరెక్టర్ సుదేంద్రరావు, కోఆర్డినేటర్ శివన్నలను ఆర్డిటి పూర్వ వైద్యులు పూలమాలలు వేసి దుశ్శాలువాలు కప్పి జ్ఞాపికతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో డాక్టర్ హరి రామ్ కుమార్, డాక్టర్ ప్రసన్న కుమార్, డాక్టర్ కృష్ణసాయి, డాక్టర్ భాగ్యలక్ష్మి డాక్టర్ పీటర్, డాక్టర్ పోగుల నాగేంద్ర, డాక్టర్ నాగరాజు, డాక్టర్ రఘు భూపా ల్‌రెడ్డి, డాక్టర్ సైఫుల్లా, డాక్టర్ రమణ ప్రసాద్, డాక్టర్ వి.నాగరాజు, డాక్టర్ రాము, డాక్టర్ మల్లికార్జున గౌడ్, డాక్టర్ మస్తానయ్య, డాక్టర్ ప్రభాకర్, డాక్టర్ మధు, డాక్టర్ శ్రీనివాస్‌నాయక్, డాక్టర్ ఇక్బాల్, డాక్టర్ కుద్దూర్ తదితరులు పాల్గొన్నారు.



ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న ఆర్డిటి పూర్వ వైద్యులు

## ఉన్నత శిఖరాలను అధిరోహించాలి - ఎంపి రంగయ్య

గుత్తి, జూన్ 25 ప్రభాతవార్త

విద్యార్థులు తమ సంరక్షకుల ఆకాంక్షకు అనుగుణంగా విద్యను అభ్యసించి జీవితలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అనంతపురం ఎంపి తలారి రంగయ్య ఆకాంక్షించారు. గుత్తి పట్టణంలోని బిసి కాలనీలో ఉన్న సుహురా పర్దియా మసీదులను ఆయన సందర్శించారు. ఈసం దర్బంగా ఆయన మ ఆట్లాడుతూ.. మైనార్టీల సంక్షేమానికి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అంతకు మునుపు ఆయన శివారు ప్రాంతంలో ఉన్న ఓ రెస్టారెంట్‌ను ప్రారంభించారు. ఆయా కార్యమ్రాల్లో వైకాపా మండల ఇన్‌చార్జ్ శ్రీనివాసరెడ్డి, పట్టణ కన్వీనర్ హుస్సేన్‌పీరా, జిల్లా కబడ్డీ సంఘం అధ్యక్షులు మంజునాథరెడ్డి, దండియా మహ్మద్ షఫీ తదితరులు పాల్గొన్నారు.



ఎంపి రంగయ్య మాట్లాడుతున్న దృశ్యం

## 60వేల మందికి కంటి శస్త్ర చికిత్సలు - బిజెపి జిల్లా అధ్యక్షులు వజ్రభాస్కర్‌రెడ్డి



మాట్లాడుతున్న బిజెపి జిల్లా అధ్యక్షులు వజ్రభాస్కర్‌రెడ్డి

కదిరి, జూన్ 25 ప్రభాతవార్త

వజ్రఫౌండేషన్ ఆధ్వర్యంలో 60వేల మందికిపైగా పేద ప్రజ లకు కంటి శస్త్ర చికిత్సలు చేపట్టా మని వజ్రఫౌండేషన్ వ్యవస్థా పకులు, బిజెపి జిల్లా అధ్యక్షులు వజ్రభాస్కర్‌రెడ్డి తెలిపారు. ఆదివారం పట్టణంలోని బాలికల కళాశాలలో ఉచితంగా కంటి ఆపరేషన్ల శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఫౌండేషన్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు నిర్వహి స్తున్నామని, భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వ హించడానికి సిద్దంగా ఉన్నామని అందుకు తగిన ప్రణాళిక రూపొంది ంచామన్నారు. ఈ కార్యక్రమంలో వజ్రఫౌండేన్‌సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సాయినాథుని భిక్షా కార్యక్రమము



భిక్షటన చేస్తున్న దృశ్యం

అనంతపురం, క్లాక్‌టవర్ జూన్ 25, ప్రభాతవార్త: ఆషాఢ శుద్ధపౌర్ణమి 03-07-2023వ తేది సోమవారం గురుపౌర్ణమి సందర్బంగా అనం తపురం రోత్తురు 3వ రోడ్డులోని శ్రీ షిరిడిసాయి మందిరంలో ఆదివారం శ్రీ సాయి నాథుని భిక్షా కార్యక్రమము మరియు 01-07-2023 వ తేది శని వారం నుండి 03-07 -2023వ తేది సోమవారం వర కు సామూహిక శ్రీ సాయి సచ్చరిత్ర పారాయనం, శ్రీ సాయి సత్యవ్రత ములు, శ్రీ సత్యనారాయణ వ్రతము, అన్నదాన కార్యక్రమము మరియు నగరోత్సవము నిర్వహించ బడును.

**శ్రీ సాయినాథుని భిక్షా ప్రత్యేకత :** శ్రీసాయినాథుల దారు సజీవులుగా ఉన్నప్పుడు షిరాడి గ్రామ వీధుల్లో భిక్ష కొరకై భక్తుల ఇళ్లకు వేళ్లి స్వయంగా భిక్ష స్వీకరించి ద్వారకామాయి అనే మసీదు నందు భిక్ష ద్వారా వచ్చిన వంట పదార్థములను తామే స్వయంగా వండి భక్తులందరికీ ప్రసాదముగా పంచెడివారు, కావున మీరు శక్త్యానుసారము ధన, ధాన్య, వస్తు రూపములలో భిక్ష సమర్పించి ఆ పదార్థములను అన్నదాన కార్యక్రమంలో వినియోగించగలవారము. కావున భక ్తదులు, ప్రజలు పాల్గొనా లని ఆలయ కమిటీ తెలిపింది.

## ఎమ్మెల్సీ పోతుల సునీత దంపతులకు జగన్ చిత్రపటం బహుకరణ

అనంతపురం కల్చరల్, జూన్ 25 ప్రభాతవార్త

అనంతపురం నగరానికి విచ్చేసిన ఎమ్మెల్సీ పోతుల సునీత, పోతుల సురేష్ దంపతులకు అనంతపురం ఆర్యవైశ్య యువజన విభాగం, వైఎస్ ఆర్ విద్యార్థి విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి తిరువీధుల లోకేష్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటాన్ని బహుకరించారు. ఈ సందర్బంగా ఎమ్మెల్సీ సునీత మాట్లాడుతూ.. వైసిపి బలోపేతానికి శక్తి వంచన లేకుండా కృషి చేయాలని సూచించారు. ఆర్యవైశ్యలకు వైసీపీలో సముచిత స్థానం లభిస్తుందని రానున్న ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పని చేయాలన్నారు. తిరు వీధుల లోకేష్ మాట్లాడుతూ.. విద్యా రంగంలో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తీసుకొచ్చిన సంస్కరణల వల్ల విద్యార్థులు, యువత, తల్లిదండ్రులు వైసీపీని ఆదరిస్తున్నారని, రాష్ట్ర ముఖ్యమంత్రి అమలు చేస్తున్న పథకాలను క్షేత్రస్థాయిలో వివరించి వైసీపీ బలోపేతానికి కృషి చేస్తానని పేర్కొన్నారు.



ఎమ్మెల్సీ పోతుల సునీత దంపతులకు సీఎం చిత్రపటం అందజేస్తున్న తీరు వీధుల లోకేష్

## రాయలసీమ జిల్లాలను ఎడారి కాకుండా కాపాడుకుందాం - బండ్లపల్లి మధుసూధన్‌రెడ్డి



బహుమతులు సాధించిన విద్యార్థులు మధు సూధన్‌రెడ్డి

కదిరి, జూన్ 25 ప్రభాతవార్త

రాయలసీమ జిల్లాలను ఎడారి కాకుండా కాపాడుకుందామని రూ రల్ అగ్రికల్చర్ అండ్ దెవల ప్మెంట్ సొసైటీ వ్యవస్థాపకుడు బండ్లపల్లి మధుసూధన్‌రెడ్డి తెలి పారు. ఆదివారం పట్టణంలోని బ్లూమూన్, నారాయణ పాఠశా లలోని విద్యార్థులకు సైన్స్‌ఫెయి ర్‌పై అవగాహన కల్పించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడు తూ.. విద్యార్థులు పర్యవరణ సమతుల్యం, చెట్ల పెంపకం, నీటి పొదుపు, అడవుల సంరక్షణ, జంతువుల సంరక్షణ తదితర అంశాల పట్ల అవగాహన కలిగి ఉండాలని సూచించారు. సమాజంలో జరుగుతున్న మార్పులకు అనుగు ణంగా శాస్త్రీయ విజ్ఞానాన్ని పెంపొందించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అనంతరం పరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్‌ఘాతుకంతో రైతు మృతి

ఓబుళదేవరచెరువు, జూన్ 25, ప్రభాతవార్త : మండలంలోని వెంకటాపురం పంచాయితీ నల్లగుట్లపల్లికి చెందిన దేరంగుల శ్రీనివాసులు(40) అనే రైతు విద్యుత్ ఘాతుకంతో మృతి చెందాడు. ఇందుకు సంబంధించి స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల మేరకు మృతుడు శ్రీనివాసులుకు గ్రామ సమీపంలో తనకున్న 1.50 ఎకరాలో వరిపంట సాగు చేసేందుకు నేలను సిద్ధం చేశాడన్నారు. ఈ క్రమంలో ఆదివారం ఉదయం వరిమడి చాడకు వేసేందుకు నీటితో నింపేందుకు బోరుమాటారును ఆన్ చేశాడన్నారు. అయితే స్టార్టర్‌కు విద్యుత్ ప్రసరించడంతో శ్రీనివాసులు షాక్ గురై బురదలో ఇరుక్కుని చనిపోయాడన్నారు. మృతునకి భార్య, కూతురు, కుమారుడు ఉన్నారన్నారు. మృతుడి భార్య అక్కులమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని పోస్టుమార్టు నిమిత్తం శవాన్ని కదిరి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు ఎస్సై గోపి ఈ సందర్భంగా వెల్లడించారు.



మృతి చెందిన రైతు శ్రీనివాసులు

# బళ్లారిలో నగరపాలికెచే ఆక్రమణల కూల్చివేత

## - దుర్గమ్మ దేవస్థానం వద్ద ఫుట్‌పాత్‌లు ఆక్రమించి నిర్మాణం జరుపుకున్న కట్టడాలను జేసీబీల ద్వారా తొలగింపు.... జిల్లాధికారి పవన్‌కుమార్, కమిషనర్ రుద్రేష్‌ల పర్యవేక్షణలో రహదారి విస్తరణ కార్యం పనులు





దుర్గమ్మ దేవస్థానం వద్ద కప్పగల్ రోడ్డులో అక్రమ కట్టడాలను నగరపాలికె యంత్రాంగం కూల్చివేస్తున్న దృశ్యం



మాట్లాడుతున్న కమిషనర్ రుద్రేష్, కార్పొరేటర్ పేరం వివేక్(విక్కీ)

బళ్లారి, జూన్25, ప్రభాతవార్త ; బళ్లారి మహానగర పాలికె యంత్రాంగం నగరంలో ప్రముఖ రహదారులను ఆక్రమించి నిర్మించుకున్న కట్టడాలపై ఆదివారంనాడు కొరడా ఝులిపించింది. ఎమ్మెల్యే నారా భరత్‌రెడ్డి, కమిషనర్ రుద్రేష్, కార్పొరేటర్ పేరం వివేక్ (విక్కీ), గాదెప్పలతో పాటు నగరపాలికెకు చెందిన సుమారు 120 మంది సిబ్బంది, పాలికె అధికారులు ఐదు జేసీబీలు, ఒక హిటాచీతో ఉన్నఫలంగా దుర్గమ్మ గుడి వద్ద కప్పగల్ రోడ్డుకు చేరుకొని అక్రమ కట్టడాలను కూల్చివేసే కార్యానికి దిగారు. ఈ సందర్బంలో కొంతసేపు వ్యాపారులు, స్థానికులు నగరపాలికె అధికారుల వద్దకు వచ్చి హఠాత్తుగా తమ కట్టడాలు కూల్చివేయడం అన్యాయమని, కొంత గడువు ఇవ్వాలని కోరినప్పటికీ ఇప్పటికే పలుమార్లు నోటీసులు ఇచ్చామని, తప్పనిసరిగా ఆక్రమణలు కూల్చి వేయక తప్పదని కమిషనర్ రుద్రేష్ వారికి చెప్పారు. అయితే సదరు రోడ్డులోని వ్యాపారులందరూ కొంతసేపు ప్రతిఘటన చేసేందుకు సిద్ధపడినా సుమారు 50 మంది పోలీసులు, పోలీసు అధికారులు వారిని అడ్డుకొని ప్రతిఘటన చేసేందుకు తాము అనుమతించేదిలేదని నగరపాలికె కార్యాన్ని కొనసాగించాల్సిందేనని చెప్పి వారిని షాపుల్లోని సామగ్రి మొత్తం ఖాళీ చేయాలని సూచించారు.

దీంతో వారంతా హుటాహుటిన షాపుల్లోని సామగ్రిని తొలగించేందుకు వెళ్లగా, మరోకవైపు నుంచి రహదారి స్థలాన్ని ఆక్రమించి నిర్మించుకున్న కట్టడాలను ఒక్కొక్కటిగా నగరపాలికె యంత్రాంగం కూల్చివేస్తూ తన కార్యాన్ని కొనసాగించింది. ఘటనా స్థలానికి స్థానిక ఎమ్మెల్యే నారా భరత్‌రెడ్డి పలువురు కార్పొరేటర్లు చేరుకొని, కూల్చివేత పనులను పరిశీలన జరిపారు. ఇదే సందర్బంలో జిల్లాధికారి పవన్‌కుమార్‌మాలపాటి కూడా స్థలాన్ని సందర్శించి పరిశీలించారు. కప్పగల్ రోడ్డు విస్తరించే కార్యంలో భాగంగా ఈ ఆక్రమిత కట్టడాలను కూల్చివేయక తప్పలేదని స్థానికులు నగరపాలికె యంత్రాంగంతో సహకరించాలని జిల్లాధికారి మీడియా ప్రతినిధులకు తెలిపారు. నగరంలో గుర్తించిన స్థలాల్లో ఆక్రమిత కట్టడాలను కూడా ఇలాగే కూల్చివేయడం జరుగుతుందని, రోడ్ల విస్తరణ జరగకపోతే ట్రాఫిక్ సమస్యను పరిష్కరించలేమని, ఇందులో ఎటువంటి రాజకీయాలులేవని, సంవత్సరం క్రితమే ఈ ప్రాంతంలో మార్కింగ్ వేసినట్లు, మార్కింగ్ వేసిన ప్రాంతాన్ని నగరపాలికె ఆధీనంలో గల రహదారుల స్థలంగా గుర్తించినట్లు, వాటిని తొలగించే కార్యాన్ని చేపడుతున్నట్లు చెప్పారు. కమిషనర్ రుద్రేష్ మాట్లాడుతూ రోడ్లను ఆక్రమించుకుని నిర్మించుకున్న కట్టడాలను ఎవరైతే నిర్మాణం చేశారో, వారికి ఇలాగే వారి కట్టడాలను కూల్చివేయడం జరుగుతుందని చెప్పారు.

నగరంలోని 25 రోడ్లను గుర్తించినట్లు, వాటి విస్తరణ త్వరితగతిన చేపడతామని చెప్పారు. దుర్గమ్మ గుడి సర్కిల్‌లో ఆక్రమణకు గురైన రాజకాలువ సుమారు 20 అడుగుల మేరకు ఉన్నదని, ఐదు అడుగులకు తగ్గించి రాజకాలువపై కట్టడాలు నిర్మించుకున్న వారు నగరపాలికె యంత్రాంగం తీసుకునే చర్యలపై ఇన్ని రోజులు కొందరు కోర్టు స్టే తీసుకొచ్చారని, అయితే న్యాయస్థానంలో కొన్ని కట్టడాలకు సంబంధించి విచారణలో ఉన్నందున ప్రస్తుతం ఆ కట్టడాలను తదుపరి డెమాలిస్ కార్యంలో చేపడతామని చెప్పారు. కాగా, నగరంలో ఆక్రమణకు గురైన కాళమ్మరోడ్డు, బ్రాహ్మిణ్ స్ట్రీట్, బెంగళూరు రోడ్డు, కేసీ రోడ్డు తదితర 25 రోడ్లను గుర్తించినట్లు, వీటిని వీలువెంబడి కూల్చివేసే కార్యాన్ని చేపడతామని చెప్పారు. నగరపాలికె యంత్రాంగం అక్రమ కట్టడాల కూల్చివేత కార్యం చేపట్టడంతో స్థానికుల నుంచి హర్షం వ్యక్తం కాగా ఆక్రమణదారుల గుండెల్లో గుబులు నెలకొంది.

# కౌల్‌బజార్ పోలీసులచే లారీ దొంగల పట్టివేత

బళ్లారి, జూన్25, ప్రభాతవార్త ; నగరంలోని కౌల్‌బజార్ పోలీస్‌స్టేషన్ పోలీసులు ఇద్దరు నిందితుల్ని అరెస్టు చేసి వారు దొంగలించిన మూడు టిప్పర్ లారీలను, ఒక టాటాసుమో, మూడు మోటార్ బైక్‌లను స్వాధీనం చేసుకున్నారు. కౌల్‌బజార్ పోలీస్‌స్టేషన్ పరిధిలో టిప్పర్ లారీల చోరీ కేసు నమోదు కాగా, కేసు దర్యాప్తు చేపట్టిన పోలీసుల బృందం చేతికి ఇద్దరు నిందితులు దొరికారు. వారిని అదుపులోకి తీసుకొని విచారించగా కౌల్‌బజార్ పోలీస్‌స్టేషన్ పరిధిలో 03, సందూరు పోలీస్‌స్టేషన్ పరిధిలో 04, తోర్నగల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో 02 కేసులతో పాటు హొస్పేట రూరల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఒక టిప్పర్ లారీ, ఒక రాయల్ ఎన్‌ఫీల్డ్ మోటార్‌సైకిల్, ఒక టాటాసుమో వాహనం, ఆంధ్రప్రదేశ్‌లోని ఉరవకొండ పోలీస్‌స్టేషన్ పరిధిలో మరొక టిప్పర్ లారీ, ఒక రాయల్‌ఎన్‌ఫీల్డ్ మోటార్‌సైకిల్, ఆంధ్రప్రదేశ్‌లోని హొళగుంద పోలీస్‌స్టేషన్ పరిధిలో ఒక బజాజ్ పల్సర్ మోటార్‌బైకుతో పాటు మొత్తం 11 టిప్పర్ లారీలను, మూడు మోటార్ సైకిళ్ల, ఒక టాటాసుమో వాహనాన్ని చోరీ చేసినట్లు నిందితులు అంగీకరించారని పోలీసులు తెలిపారు. పట్టుబడిన నిందితులు హొస్పేట తాలూకా మలపనగుడికి చెందిన మహేష్(32), ప్రభాకర్(26) అనే వ్యక్తులుగా గుర్తించినట్లు, ప్రస్తుతం వీరి నుంచి మూడు టిప్పర్‌లను, ఒక టాటాసుమో, రెండు బుల్లెట్ బైకులు, ఒక పల్సర్ బైక్, రూ.7 లక్షలు నగదు స్వాధీనపరుచుకున్నట్లు, నిందితులపై కేసు నమోదు చేసి జైలుకు తరలించినట్లు పోలీసులు తెలిపారు.



నిందితుల నుంచి పోలీసులు స్వాధీనపరుచుకున్న లారీలు, మోటార్‌బైకులు

## బక్రీద్ పండుగను శాంతియుతంగా జరుపుకోవాలి - ఎస్సై గోపి



మాట్లాడుతున్న ఎస్సై

ఓబుళదేవరచెరువు, జూన్ 25, ప్రభాతవార్త : వచ్చే వారం బక్రీద్( ఈద్-ఉల్-అజా) పండుగను ముస్లిం సోదరులు శాంతియుతంగా జరుపుకోవా లని ఎస్సై గోపి ముస్లిం మత పెద్దలకు సూచించారు. జిల్లా ఎస్పీ మాధవరెడ్డి ఆదేశాల మేరకు ఆదివారం మండలం లోని ముస్లిం మత పెద్దలతో శాంతి కమిటీ సమావేశం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ప్రార్థనా మందిరాల్లో , ఈద్గాల వద్ద ప్రభు త్వ నియమాలను అనుసరించి బక్రీద్ పండుగను జరుపుకోవాలన్నారు. ఎవైనా అవాంచనీయ సంఘటనలు జరిగినా వెంటనే పోలీసులకు సమా చారం అందించాలన్నారు. ఈద్గా, మసీదుల వద్ద పోలీసు బందోబస్తు అవసర మైతే ముందుగా తెలియచేయాలని సూచించారు. ఈ సందర్భంగా మండలంలోని ముస్లిం సోదరసోదరీమణులకు ముందుగా బక్రీద్ శుభాకాంక్షలు తెలియచేస్తున్నానన్నారు.

## అణువృత సమితిచే పాఠశాలల పిల్లలకు బ్యాగుల పంపిణీ



అణ్వుతసమితిచే వారు పాఠశాలల పిల్లలకు స్కూలు బ్యాగులు వితరణ చేస్తున్నప్పటి దృశ్యం

బళ్లారి, జూన్25, ప్రభాతవార్త ; జైన్ సముదాయానికి చెందిన అణువృత అమృత మహోత్సవాల సందర్బంగా స్థానిక పార్వతీనగర్‌లోని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న 6, 7, 8 తరగతులకు చెందిన 150 మంది పిల్లలకు స్కూల్ బ్యాగులను ఉచితంగా పంపిణీ చేశారు. జైన్ సమాజానికి చెందిన ఆచార్యమహా శ్రమణ్, మునిశ్రీపులకిత్‌కుమార్, నచికేతముని, ఆదిత్యకుమార్‌ల సాన్నిధ్యంలో జరిగిన కార్యక్రమంలో జీవనవిజ్ఞాన, అణువృత గురించి విద్యార్థులకు ఉపన్యాసమిచ్చారు. జీవన విజ్ఞానంతో బతుకుతున్న మనం, అహింసకు దూరంగా ఉండాలని ఉద్బోధించారు. మాజీ మేయర్ పార్వతీఇందుశేఖర్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు లీమారోజా, పారస్‌మల్‌జైన్, భారతీపాటిల్ తదితరులు పాల్గొన్నారు. బసంత్‌కుమార్ జైన్ కార్యక్రమాన్ని నిర్వహించారు.

# నిరాహార దీక్షకు సంఘీభావం





నిరాహార దీక్షకు సంఘీభావం తెలుపుతున్న సిఐటియు నాయకులు

కదిరి, జూన్ 25 ప్రభాతవార్త

2018 డిఎస్సీలో అన్యాయం జరిగిందని న్యాయం కోసం నిరాహార దీక్ష చేపట్టిన నాగేషుకు సిఐటియు నాయకు లు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ.. 2018 డిఎస్సీలో జి ల్లా స్థాయిలో 4వ ర్యాంకు సాధించి న నాగేషుకు ప్రభుత ్వ విధానం వల్ల ఉద్యోగంరాలేదని, ప్రభుత్వ పెద్దలు స్పందించి న్యాయం జరిగే విధంగా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు లక్ష్మినారా యణ, జగన్‌మోహన్, రామ్మోహన్, ముస్తక్, ఫిరోజ్, ఫజిల్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నాగదారి పుల్లమ్మ తిరుణాల

నంబులపూలకుంట, జూన్ 25, ప్రభాతవార్త:

మండల పరిధిలోని వంకమద్ది గ్రామంలో వెలిసిన నాగదారిపుల్లమ్మ జా రత ఆదివారం ఘనంగా నిర్వహించడం జరిగింది. గ్రామంలో వెలసిన నాగ దారి పుల్లమ్మ, పోలేరమ్మ ఆలయాలలో అమ్మవారికి ఆలయ కమిటీ సభ్యులు ఆదినారాయణ, బేబీ కుమార్, ప్రమీలమ్మలు ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. అమ్మవారికి ఉత ్సవ విగ్రహాన్ని శనివారం గ్రామంలో ఊరేగింపుగా తీసుకెళ్ళి గడప గడప వద్ద అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆదివారం ఉదయం అమ్మవారికి జ్యోతులు, బోనాలు పట్టి పూజలు నిర్వహిం చారు. జ్యోతులు, బోనాలు పూజలు అనంతరం అమ్మవారికి గ్రామస్తులు మొక్కుబడులు తీర్చుకున్నారు.

జ్యోతులు బాణాల ఉత్సవంలో గ్రామ పెద్దలు ఎం.రవీంద్ర, జి. రమణ, ఈ.రాములతో పాటు తదితర మహిళలు పాల్గొన్నారు.

**బహిరంగ ప్రకటన**

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయడం ఏమనగా D.NAGA SHESHA REDDY, S/o D.PRAKASH REDDY, PEDDAVADUGURU MANDAL, ATP నందు నివసిస్తున్నారు. తాడిపత్రి శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ తాడిపత్రి బ్రాంచ్ వారు వీరి ప్రాపర్టీని తనఖా పెట్టుకొని రుణం ఇస్తున్నారు. సదరు షెడ్యూలు స్థిరాస్తిపై ఎవరికైనా ఎటువంటి క్లైములు, ఆక్షేపణలు ఉన్న ఎడల నేటి నుండి ఏడు రోజుల లోపు క్రింది చిరునామాకు సంప్రదించగలరు.

SCHEDULE OF IMMOVABLE PROPERTY
This Property holder Name : PRAKASH REDDY
SY NO: 495-A, Total: 6.22 Cents
The property is situates in TADIPATRI with the following particulars.
DOC NO: 2988/2018
East: House of Dastagiri South: House of Chinna Remambi West : Road, North: Applicant Vacant Site

C.RAMESHNATHA REDDY (Advocate), TADIPATRI

**బహిరంగ ప్రకటన**

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయడం ఏమనగా B.SREENATH, S/o B.VENKATARAMUDU, H.No.1/1, LAKSHUMALLI VILLAGE, PEDDAVADUGURU MANDAL, ATP నందు నివసిస్తున్నారు. తాడిపత్రి శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ తాడిపత్రి బ్రాంచ్ వారు వీరి ప్రాపర్టీని తనఖా పెట్టుకొని రుణం ఇస్తున్నారు. సదరు షెడ్యూలు స్థిరాస్తిపై ఎవరికైనా ఎటువంటి క్లైములు, ఆక్షేపణలు ఉన్న ఎడల నేటి నుండి ఏడు రోజుల లోపు క్రింది చిరునామాకు సంప్రదించగలరు.

SCHEDULE OF IMMOVABLE PROPERTY
This Property holder Name : B.SREENATHA
SY NO: 450-A, Total: 3.09 Cents
The property is situates in TADIPATRI with the following particulars.
DOC NO: 1064/2023
East: Plot No: 23 in this same Sy. No. South: Plot No: 19 in this same Sy. No. West : 30 Feet Road, North:Plot No: 21 in this same Sy. No.

C.RAMESHNATHA REDDY (Advocate), TADIPATRI

